నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12


## బీఆర్ఎస్ పేదల సంక్షేమ పార్టీ

- ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది
- అభివృద్ధిని చూసే పార్టీలో భారీగా చేరికలు
- ఎమ్మెల్యే, భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

8



టేకుమట్ల కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

## కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డయ్

- మీ ఆశీర్వాదంతోనే ములుగు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు
- గ్రామాలు, పల్లెల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ప్రతి పక్షాలు చెప్పడమే కానీ చేసేదేమీ లేదు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జననేత సీఎం కేసీఆర్
- ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి
- వెంకటాపూర్ మండలంలో ప్రచారం

8



ప్రచారంలో మాట్లాడుతున్న ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

- నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు
- మ్యానిఫెస్టోను వివరిస్తూ.. ఇతర పార్టీల వారిని చేర్చుకుంటూ..
- ఇంటింటికీ వెళ్లి ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థులు, పార్టీ శ్రేణులు
- స్వాగతిస్తూ మద్దతు తెలుపుతున్న సబ్బండ వర్గాలు

- లోపలి పేజీల్లో



వెంకటాపూర్ మండలంలో నిర్వహించిన ప్రచారానికి భారీగా హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు




# ఊరూరా బీఆర్ఎస్

## ప్రచారంలో జోరు పెంచిన గులాబీ అభ్యర్థులు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కారు జోరుమీదున్నది. గులాబీ అభ్యర్థులు ప్రజా ఆశీర్వాదం కోసం ప్రతి ఇంటి తలుపు తడుతున్నారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ జనంతో మమేకమవుతున్నారు. నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీల వారిని గులాబీ గూటికి చేర్చుకుంటూ.. మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులు తమదైన శైలిలో దూసుకెళ్తున్నారు. తమను ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నారు. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (టీ) గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ యూత్ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ముమ్మర ప్రచారం చేశారు. ప్రజలు అడుగడుగునా నీరాజనంపట్టారు. ములుగు మండలం పందికుంట, మల్లంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రచారం నిర్వహించారు. ఏటూరునాగారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ప్రచారం నిర్వహించారు. జయశంకర్ జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ మ్యానిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించి, గడప గడపకూ తిరిగి గ్రామస్తులకు వివరించారు.

*- నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్*

## రేపటి నుంచే నామినేషన్లు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- భూపాలపల్లి ఆర్వో ఆఫీసులో నామినేషన్ పత్రాల స్వీకరణ
- అభ్యర్థితో పాటు నలుగురికి అనుమతి..పోలీసుల బందోబస్తు




2లో

ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం

## గెలుపే లక్ష్యంగా శ్రమించాలి..



మంథనిలోని రాజగృహలో మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామస్తులకు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న పుట్ట మధూకర్

8

- ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలి
- మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లితో బుర్ర సమ్మయ్య, కూరెళ్ల రామాచారి, చిత్రంలో లక్ష్మీనర్సింహారావు, మెట్టు శ్రీనివాస్, ఇతర నాయకులు

- నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- ములుగు మండలంలో 100మంది బీఆర్ఎస్‌లో చేరిక
- సొంత గూటికి చేరిన వెంకటాపూర్ ఎంపీపీ
- ఆ పార్టీలో ఇమడలేక 4రోజుల్లోనే బీఆర్ఎస్‌లోకి..
- ఆహ్వానించిన పోచంపల్లి

8